
ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్ ధ్వంసం.. అధికారుల మౌనం!



నాగోలు: రూ.కోట్లు ఖర్చుచేసి ప్రజా సౌకర్యార్థం నిర్మిస్తున్న ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్‌లు అధికారుల పర్యవేక్షణ లేక ధ్వంసమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్ నిర్మాణం, సైకిల్ ట్రాక్‌లు నిర్మించారు. ఎల్‌బీనగర్ నుంచి ఉప్పల్ వరకు రోడ్డుకు ఇరువైపులా సైకిల్ ట్రాక్ కోసం రోడ్డు నిర్మాణం చేపట్టారు. పనులు 90 శాతం పూర్తవుతుండగా ప్రభుత్వం మారిపోయింది. దీంతో పనులు ఒక్కసారిగా ఆగిపోవడంతో సైకిల్ ట్రాక్ కబ్జాకు గురవుతుంది. కొత్తపేట డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్ సమీపంలోని శివగంగ కాలనీ ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి భవన నిర్మాణం కోసం తవ్వకాలు చేస్తున్నాడు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన ఫుట్‌పాత్‌లోసైకిల్ ట్రాక్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు. పెద్ద ఎత్తున్న ఫుట్‌పాత్‌ను ధ్వంసం చేసినా జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావునిస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ పర్వేజ్, కార్యదర్శి జాల వెంకట్‌రెడ్డి ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



చల్లా నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జాల వెంకట్‌రెడ్డి



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న షేక్ పర్వేజ్

ప్రైవేట్ టీచర్లకు శిక్షణ ఇప్పించండి

ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గుల్షన్

హుడాకాంప్లెక్స్: ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా ప్రైవేట్ సిబ్బందికి కూడా ప్రభుత్వం శిక్షణ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ.గుల్షన్ అన్నారు. శనివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మధుసూదన్, సలహాదారు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుల్షన్ మాట్లాడుతూ.. పాఠశాలలను ఖచ్చితంగా 220 రోజులు నడిపించి పరీక్షలు నిర్వహించాలన్నారు. లోకల్ సెలవులుగా అన్నింటిని వర్కింగ్ డేలో కలపాలని కోరారు. కాలేజీలకు అనుమతుల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం ఏ విధంగా విడుదల చేస్తారో అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు కూడా ఇవ్వాలన్నారు. గ్రంథాలయ పుస్తకాలను కూడా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతించాలని వినతిపత్రంలో కోరారు. ఈ విషయాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

హైడ్రా గుబులు.. నిలిచిన నిర్మాణాలు!

అనుమతులున్నా ఆపేస్తున్న వైనం



సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో నిలిచిపోయిన భవన నిర్మాణం

సైదాబాద్: నగరంలోని చెరువులు, నాలాలపై నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. ఒక్కో చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల పరిధిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. సున్నం చెరువు, కత్వా చెరువు ఇలా ఒక్కో చెరువు పరిసరాలలోని కబ్జా నిర్మాణాలు నేలమట్టం చేస్తూ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటుంది. దాంతో ఇక తమ వంతు ఎప్పుడో అంటూ సరూర్‌నగర్ చెరువు బఫర్‌జోన్ పరిధిలో నిర్మాణాలు సాగిస్తున్న వారు హడలిపోతున్నారు. హైడ్రా అధికారుల చూపు తమ వైపు ఎప్పుడు పడుతుందో, తమ నిర్మాణాల భవిష్యత్ ఏంటో అనుకుంటూ హైరానా పడుతున్నారు.

ముందుకు కదలని నిర్మాణాలు..

జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులు తీసుకున్న నిర్మాణదారులు సైతం తమ భవనాల నిర్మాణ పనులు నిలిపివేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులు తీసుకున్నా సదరు నిర్మాణాలు సరూర్‌నగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి రావటమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో ఓ ఇంటి యజమాని తమ స్థలంలో కట్టడం నిర్మాణాన్ని ఓ బిల్డర్‌కు అప్పగించారు. మూడు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు పొందిన బిల్డర్ ఒక ఫ్లోర్ నిర్మాణం పూర్తయ్యే సరికి నగరంలో హైడ్రా హల్‌చల్ మొదలైంది. దాంతో సదరు బిల్డర్ నిర్మాణాన్ని ఆపేసాడు. కారణం ఆ స్థలం సరూర్‌నగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుంది. ఇదే కాకుండా ఇక్కడ ఇలాంటివి పలు నిర్మాణాలు హైడ్రా భయంతో ఆగిపోయాయి.

అనుమతులపై ఆగ్రహం..

అయితే.. నగరంలో చెరువుల స్థలాల వద్ద కొరడా ఝులిపిస్తున్న హైడ్రా వెంటనే సరూర్‌నగర్ చెరువు వద్ద కూడా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే.. గతంలో అనుమతులు పొందిన వారికి టౌన్‌ప్లానింగ్ అధికారులు బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌లో ఎలా ఇస్తారని ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాడు బడాబాబులతో కుమ్మక్కై ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చారని ఇందులో అధికారులు సైతం నిబంధనలు ఉల్లంఘించారని వారిపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చేస్తాం

సరూర్‌నగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటాం . ఎప్పటికప్పుడు మా సిబ్బంది చెరువు పరిసరాలను పర్యవేక్షిస్తున్నారు. నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా ఆ నిర్మాణాలపై నేలమట్టం చేస్తాం.

– జయశ్రీ, తహసీల్దార్

త్వరలోనే పర్యటిస్తాం..

సరూర్‌నగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. సదరు ఫిర్యాదులను పరిశీలించి చర్యలు చేపడుతాం. త్వరలోనే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే చర్యలు తీసుకుంటాం.

– నాగరాజు, ఇరిగేషన్ ఏఈ

నేడు గురుపూజోత్సవం

చైతన్యపురి: వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం(నేడు) కర్మన్‌ఘాట్‌లోని లక్ష్మి కన్వెన్షన్ హాల్లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ సోము భరత్, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాట రూ. 23, వంకాయ రూ. 55, బెండ రూ. 55, పచ్చిమిర్చి రూ. 28, కాకర రూ. 48, బీర రూ. 55, క్యాబేజి రూ. 15, ఫ్రెంచి బీన్స్ రూ. 60, క్యారెట్ రూ. 55, దొండ రూ. 35-40, చిక్కుడు రూ. 95, గోకర రూ. 40, బీట్ రూట్ రూ. 28, క్యాప్సికం రూ.70, ఆలు రూ. 38, దోస రూ. 23, సొర రూ. 28, పొట్ల రూ.18, ఉల్లిగడ్డ రూ. 49, చామగడ్డ రూ. 40. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

చాదర్‌ఘాట్: గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని మలక్‌పేట సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని నిమజ్జనం సాఫీగా జరగడానికి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సర్కిల్ పరిధిలో దాదాపు 652 మండపాల ఏర్పాటు చేశారని ఇప్పటి వరకు 175 విగ్రహాల నిమజ్జనం అయినట్లు ఆయన వెల్లడించారు.

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

లింగోజిగూడ: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ఉద్యమాలు, కార్మిక లోకానికి తీరని లోటని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి అన్నారు.ఎల్‌బీనగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద శనివారం సీతారాం ఏచూరికి చిత్రపటానికి సీఐటీయూ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..కమ్యూనిస్టు పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు వారందరినీ ఏకాం చేసి సమాజంలో అవినీతి ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని చాటి చెప్పిన ఘనత ఏచూరిది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, నాగు, రామస్వామి, మల్లయ్య, వెంకటేశ్వరరావు, ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే చొరవతో నాలా పనులు



నాలా పనులను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పహాడీషరీఫ్: ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి చొరవతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని నబీల్ కాలనీలో ముంపు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కైసర్ బామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫొద్దీన్ హామెద్ అన్నారు. నబీల్ కాలనీలో కొద్ది మేర నిలిచిన నాలా పనుల సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మిగిలిన పనులు పూర్తిచేసేందుకు రూ.1.66 కోట్లు మంజూరు చేయించారు. 150 మీటర్ల పొడవులో చేయనున్న పనులకు సంబంధించిన భారీపైప్‌లు కూడా బస్తీకి చేరుకున్నాయి. ఎమ్మెల్యే ఆదేశానుసారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నబీల్ కాలనీలో మొదటి దశలో పనులు ఇప్పటికే పూర్తికాగా, రెండో దశలో రూ.6.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు కొన్ని కారణాలతో ప్రారంభం కాలేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులతో చర్చించి ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ పైప్‌లైన్‌ను ముందున్న నాలాలో కలపడం ద్వారా ఇక ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే సబితా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నా యకులు సయ్యద్ బదర్, మేరాజ్ ఖాన్, కరీం, సయ్య ద్ ఆరీఫ్ అలీ, మహ్మద్ సలీం, అలీ మన్సూరీ, అజీం ఖాన్, మహ్మద్ జావిద్, ఫైసల్ ఖాన్, అహ్మద్ అలీ, అహ్మద్ హుస్సేన్, మక్దూం పాల్గొన్నారు.

ఘన స్వాగతం



విష్ణునాథ్‌కు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్‌బీనగర్: టీపీసీసీ చైర్మన్‌గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి విష్ణునాథ్‌కు శనివారం రాజీవ్‌గాంధీ విమానాశ్రయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. విష్ణునాథ్‌ను కలిసిన వారిలో బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, తిరుమలేశ్, యాదగిరి, మధుసుదన్‌ఉన్నారు.

కుట్టు మిషన్లు, తోపుడు బండ్ల అందజేత



మన్సూరాబాద్: నాగోలు డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఎటీఎం వద్ద జూనియర్ జేసీఐ మింగ్ నేత్ర ఆధ్వర్యంలో పలువురికి కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసీఐ ఇండియా జాతీయ అధ్యక్షుడు జేఎఫ్‌ఎస్ రాఖేష్ శర్మ హాజరై మాట్లాడారు. పేదలకు ఉపాధి అవకాశం కల్పించడం సంతోషకరంగా ఉందన్నారు. కరోనా నుంచి ఇప్పటి వరకు అలుపెరుగని సేవ చేస్తున్న రైస్ ఎటీఎం నిర్వాహకుడు దోసపాటి రామును అభినందించారు. గోవింద్ కంకణి, హరి కోయల్కర్, ఆయుష్ సరోగి, గౌతమ్‌కుమార్ జైన్, జయంత్ శెట్టి సూరా పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించండి

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మురుగు సమస్యతో పాటు రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని, వాటిని పరిష్కరించాలని కోరుతూ చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం అందజేశారు. బోడుప్పల్ మున్సిపాలిటీ మురుగు నీటి పైపులైన్‌ను చిలుకానగర్ చిన్న పైపులైన్‌లో కలపడంతో ఏళ్ల తరబడి నిత్యం మురుగు సమస్యతో పాటు ఇతర సమస్యలతో ఇబ్బందిపడుతున్నామని, కమిషనర్‌ను కోరామన్నారు.

లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

చంపాపేట: చంపాపేట డివిజన్ చిలుకబస్తీ, సుల్తానాఅల్వా కాలనీల్లో నిత్యం లోఓల్టేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాము ఆరోపించారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ..కాలనీలో తరచూ విద్యుత్ హెచ్చుతగ్గులతో గృహోపకరణాలు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో కాలనీలలో వేలాడుతున్న విద్యాత్ తీగలను సరిచేయటంతో పాటు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈడీఈ రాజేందర్, ఏఈ విజయకుమార్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు లక్ష్మణ్, రాజు, హుస్సేన్ పాల్గొన్నారు.

హుండీ చోరీకి యత్నం.. పాత నేరస్తుడి రిమాండ్



సంపత్‌కుమార్

నాగోలు: దేవాలయంలో హుండీ చోరీకి యత్నించిన పాత నేరస్తుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఎల్‌బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం మధ్యాహ్నం ఓ వ్యక్తి షిర్డీ సాయిబాబా ఆలయంలో ఉంచిన హుండీ చోరీకి పాల్పడ్డాడు. దేవాలయంలో వెనుక భాగంలో హుండీ ఉంచి నగదు చోరీ చేసేందుకు యత్నిస్తుండగా దేవాలయ స్వీపర్ శివకుమార్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ నరేష్ రెడ్ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గుర్తుతెలియని వ్యక్తిని అందుపులోకి తీసుకుని విచారణ చేయగా నాగర్‌కర్నూల్‌కు చెందిన రావిరాల సంపత్‌కుమార్(30)గా గుర్తించారు. అతనిపై వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

ఏకదంతా.. నీవే లోకమంతా!

వినాయక ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం సాయంత్రం ఆయా మండపాలను భక్తులు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల్లో ఉదయం సాయంత్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలతో ఆధ్యాత్మికత వెల్లువిరిస్తోంది.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



చైతన్యపురిలోని ప్రభాత్‌నగర్‌లో శివపార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



దిల్‌సుఖ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలో ఎకో ఫ్రెండ్లీ గణేశుడు



సాయినగర్ రోడ్-1లోని చాణక్యపురి కాలనీలోని సాయినిలయం అపార్ట్‌మెంట్‌లో..



బండ్లగూడ శ్రీనివాస్‌కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో..



పూజల్లో పాల్గొన్న ఎంపీ రఘునందన్, సుభాష్‌చందర్జీ



మూసారంబాగ్‌లో.. బీజేపీ నాయకులు రంజిత్, కొంగర ప్రవీణ్



మహేందర్‌రెడ్డి యూత్ అసోసియేషన్ వద్ద.. పూజలు చేస్తున్న నాయకులు



ఎల్‌సీహెచ్ కాలనీ మండపంలో పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి



వెంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన గణపతికి పూజ చేస్తున్న ముద్దగౌని లక్ష్మీప్రసన్న



పీఅండ్‌టీ కాలనీలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో..



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల చిన్నారులు



వరసిద్ధి వినాయక లడ్డూను దక్కించుకున్న జంగారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ ఈఓ ప్రేమ్‌కుమార్



నాగోలులో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ చింతల అరుణ



ఆర్‌కేపురంలో గణేష్ పూజలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి



వాసవి కాలనీలో పూజలో పాల్గొన్న కేంద్ర మంత్రిత్వ శాఖ వాటర్ రిసోర్స్ ఐఏఎస్ అధికారి ఎస్‌వీ కృష్ణ



మారుతినగర్‌లో నిర్వహించిన గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గరపు దయనంద్‌గుప్తా

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum- III ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT : AT L.B.NAGAR

O.S. No. 542 of 2024

Between : 1) Jahada Bi, W/o. Late S K Akbar Pasha, Aged about 50 years, Occ: Housewife, 2) Shake Azgar, S/o. Late S K Akbar Pasha, Aged about 24 years, Occ: Pvt Employee, 3) Shaik Shahana, D/o. Shaik Akbar Pasha, Aged about 25 years, Occ: House Wife, Both are R/o. H.No.3-7-455/64, Balreddynagar, Mansoorabad, L.B. Nagar, Saroornagar, Ranga Reddy ..Plaintiffs

AND

1) The Tahsildar, Saroornagar Mandal, R.R.District, 2) All concerned ..Defendants

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased **SK Akbar Pasha, S/o. Babu Miya.** Who died on **26-02-2024.** The above suit is posted on **27-09-2024.** If any person or persons having any objection / interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// By order of the Hon'ble Court//

Sd/- K.KRISHNAIAH, Advocate
11-5-563, Sri Venkateswara Colony, Opp. L.B.Nagar Municipal Office, Saroornagar, R.R.District-35. Mobile No.8501994951